

ముదిరాజ్‌లతో రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి

# మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేసింది కేసీఆరే

గజ్వేల్ అర్బన్, నవంబర్ 21 : తెలంగాణలో మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేసింది సీఎం కేసీఆరేనని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి అన్నారు. గజ్వేల్, బూర్గుపల్లి గ్రామాల్లో మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మత్స్యకారులతో జెండావిష్కరించి కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా మత్స్యకారుల కోసం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దీంతో వలస వెళ్లిన మత్స్యకారులు తిరిగి వచ్చి గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో 4 వేల మంది ముదిరాజ్‌లకు మత్స్యకార సొసైటీల్లో సభ్యత్వాలు ఇవ్వడమే కాకుండా ఆర్థికంగా వెనుకబడ్డ మత్స్యకారులకు వాహనాలు, సామగ్రిని అందజేశామన్నారు. కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ చెక్‌డ్యామ్‌లు నిర్మించడమే కాకుండా వాటిల్లోనూ చేపలు, రొయ్యలు పెంచుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఫిషరీస్ సొసైటీ చైర్మన్ చందు, నాయకులు మనోహర్, భిక్షపతి, సత్తయ్య, రజినీకాంత్, బూర్గుపల్లి అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.



రేబర్తిలో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్

# గ్రామాల్లో జోరుగా ప్రచారం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 21 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. మద్దూరు మండలం రేబర్తిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోస్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పుట్ట వెంకట్రమణారెడ్డి, మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, మాజీ సర్పంచ్ అందె భూపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నలుసాని లింగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నలుసాని మోహన్‌రెడ్డి, నాయకులు నల్ల బాల్‌రెడ్డి, గంపల కృష్ణారెడ్డి, బొద్దుల చంద్రమౌళి, గవ్వల గణేశ్, రమేశ్, ఒగ్గు మల్లేశం, ఐలయ్య, బచ్చల శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు. అర్జున్‌పట్లలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నమూనా ఈవీఎంను చూపించి, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాలమ్మ, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



అర్జున్‌పట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

# బీఆర్ఎస్ హయాంలోనే స్వర్ణకారులకు గుర్తింపు

● ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ● సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపిన స్వర్ణకారులు



గజ్వేల్ : స్వర్ణకారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్అర్బన్, నవంబర్ 21 : బీఆర్ఎస్ హయాంలోనే స్వర్ణకారులకు గుర్తింపు లభించిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. మంగళవారం గజ్వేల్– ప్రజ్ఞాపూర్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యాదవరెడ్డి, రాజమౌళి హాజరయ్యారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీచారి, ఆంజనేయులుచారి, నాయకులు సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ అందరి సంతకాలతో కూడిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో స్వర్ణకార సంఘం భవనాన్ని నిర్మించామన్నారు. బీసీబంధులో కూడా రాష్ట్రవ్యాప్తంగా కొందరు స్వర్ణకారులకు అవకాశం కల్పించామని, భవిష్యత్‌లో ఈ పథకం ద్వారా అందరికీ లబ్ధిచేకూరుస్తామన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వసతులు కల్పించడంతో గజ్వేల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. మరోసారి ప్రజలంతా కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలని కోరారు. స్వర్ణకార సంఘం భవన అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. అనంతరం జై కేసీఆర్, జై విశ్వకర్మ అని నినాదాలు చేశారు. సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు సత్యంచారి, నాయకులు నర్సింహాచారి, శ్రీనివాసచారి, పరమేశ్వరాచారి, రవిచారి, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన స్వర్ణకారులు

# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

కొమురవెల్లి, నవంబర్ 21 : రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఎన్నికల్లో హాట్రిక్ విజయం సాధిస్తామని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతితో కలిసి కొమురవెల్లి మండల కేంద్రంతోపాటు కిష్టంపేట, పోసాన్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు. జనగామ అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మీ ముందుకొచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రైతు సంక్షేమ ధ్యేయంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ప్రవేశపెట్టడంతోపాటు సాగునీరు, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇస్తున్న ఏకైక సర్కారు బీఆర్ఎస్ మాత్రమేనన్నారు.



పోసాన్‌పల్లిలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2 వేలకు పెంచడంతోపాటు ఎన్నికల తర్వాత రూ.5 వేల వరకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సార్ల లతాకిష్టయ్య, బీమనపల్లి కరుణాకర్, రాజిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ తలారి కిషన్, బుడిగె గురువయ్యగౌడ్, ముత్యం నర్సింహులుగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, బూర్గు నారాయణగౌడ్, బొంగు రాజేందర్‌రెడ్డి, కొమురవెల్లి ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, సార్ల నవీన్, ఆయా గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

కొండపాక(కుకునూరుపల్లి)/గజ్వేల్/చేర్యాల/కొమురవెల్లి, నవంబర్ 21 : భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కొండపాక మండలం గిరాయిపల్లి, రాంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ మండలం కొల్గూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లెలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొమురవెల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండపాక : రాంపల్లిలో ప్రచారం చేస్తున్న భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్



గజ్వేల్ : కొల్గూర్‌లో ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, ఎంపీటీసీ జ్యోతీస్వామి




చేర్యాల : పోతిరెడ్డిపల్లెలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొమురవెల్లి : మర్రిముచ్చాలలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# లక్ష ఓట్ల మెజార్టీతో 'పల్లా' గెలుపు తథ్యం

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 21 : ఎన్నికల్లో బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీఆర్ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. మంగళవారం ధూళిమిట్ట మండలం జాలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరినవారికి మంద యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు పల్లా కరుణాకర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మీసాగర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.



గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి

# ఈవీఎం గోడౌన్ పనులను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 21 : సిద్దిపేట కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఈవీఎం గోడౌన్ వద్ద రూ.2.20 కోట్లతో అదనంగా నిర్మిస్తున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ భవ నం, నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాం గ్ రూమ్ పనులకు మంగళవారం కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గతంలో సూచించిన విధంగా గదులను సిద్ధం చేస్తున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.

**ఓటు వేసే విధానంపై అవగాహన..**

ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఫ్లెక్సీని ప్రదర్శిస్తామని కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని ముద్రించిన ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, డీపీఆర్వో రామేశ్వర్ పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్